


# ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A' Grade
ISO 9001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooks.vizag@gmail.com

ఫోన్ : 0891-2844000

సెప్టెంబర్ 25- అక్టోబర్1, 2022

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan

సంపుటి : 1 | సంచిక : 32 | పేజీలు : 10


ఆంధ్ర యూనివర్సిటీని సందర్శించిన

## అమెరికాలోని కెఎస్‌యూ ఆచార్యుడు

**ఏయూలో అభివృద్ధి కార్యక్రమాలపట్ల హర్షం**

**సత్కరించిన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి**



**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని అమెరికాలోని కాన్సాస్ స్టేట్ యూనివర్సిటీ(కెఎస్‌యూ) ఆచార్యుడు డాక్టర్ రోమన్ రెడ్డి గంటా సందర్శించారు. ఏయూ బయో కెమిస్ట్రీ విభాగం పూర్వవిద్యార్థి అయిన డాక్టర్ రోమన్ ఉదయం విభాగ విద్యార్థులకు ప్రత్యేక ప్రసంగం అందించారు. మానవుల్లో, ఇతర జీవుల్లో వచ్చే వివిధ వ్యాధులు, వాటికి అధునాత సాంకేతికతతో వాక్సీన్‌ను కనుగొనే విధానాలపై ప్రసంగించారు. అనంతరం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఏయూలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ఇంక్యుబేషన్, ఇన్నోవేషన్ రంగాలో చేపడుతున్న సంస్కరణల పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఏయూను సరికొత్త శిఖరాలకు చేర్చే విధంగా దార్శినికంగా పనిచేస్తున్నారన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థులు అత్యున్నత స్థానాలలో స్థిరపడటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఏయూలో గౌరవ ఆచార్యునిగా సేవలు అందించాలని ఆహ్వానించారు. తన ప్రగతికి కారణమైన తల్లివంటి ఆంధ్రవిశ్వవిద్యాలయానికి సేవ చేయడానిక తాను ఎల్లవేళలా సిద్దంగా ఉన్నానని డాక్టర్ రోమన్ గంట అన్నారు. కార్యక్రమంలో విభాగాధిపతి ఆచార్య సుభాషిణి దేవి, ఆచార్య టి. రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

విశ్వ విద్యాలయాలు

# నవ్య ఆవిష్కరణలకు వేదికలు

## భారత రక్షణ మంత్రి సలహాదారు డాక్టర్ జి.సతీష్ రెడ్డి

**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** విశ్వవిద్యాలయాలు నవ్య ఆవిష్కరణలకు వేదికలుగా నిలుస్తాయని భారత రక్షణమంత్రి సాంకేతిక సలహాదారు డాక్టర్ జి.సతీష్ రెడ్డి అన్నారు. బుధవారం ఏయూ వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో ఆయన విద్యార్థులనుద్దేశించి ఆత్మనిర్భర్ భారత్ అంశంపై ప్రసంగించారు. దేశం ఆర్థికంగా పురోభివృద్ది సాధించాలంటే మనం అడ్వాన్స్‌ట్ టెక్నాలజీలలో పనిచేయడం ఎంతో అవసరమన్నారు. యువత నూతన ఆలోచనలతో వస్తే ప్రోత్సహించడానికి, తగిన ఆర్థిక సహకారం అందించడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. దేశ వ్యాప్తంగా విభిన్న శాస్త్ర అంశాలలో 10 సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లను ఏర్పాటు చేసి ప్రోత్సహిస్తోదన్నారు. దేశ రక్షణ రంగానికి ఉపయుక్తంగా పనిచేసే స్టార్టప్, ఎంఎస్ఎంఈ, ఇంక్యుబేషన్‌లకు రూ50కోట్లు వరకు ఆర్థిక సహకారం అందించే అవకాశం ఉందన్నారు. అదే విధంగా తయారు చేసిన ఉత్పత్తులను డిఆర్‌డిలో ప్రయోగశాలల్లో పరీక్షించే అవకాశం ఉందన్నారు. కోవిడ్ విపత్తు సమయంలో దేశీయంగా కేవలం నాలుగు నెలల కాలంలో 60 వేల వెంటిలేటర్లను సిద్దం చేసామన్నారు. తేజస్ ఫైర్ క్రాఫ్టులు, అర్జున్‌ట్యాంకులు, ఎయిర్‌క్రాఫ్ట్ కారియర్ ఐఎన్ఎస్ విక్రాంత్, ఆర్టిలరీ గన్ వంటివి దేశీయంగా తయారు చేసినవేనన్నారు. ఎవ్వరిపైనా ఆధారపడకుండా, స్వయం శక్తితో ఎదగడం







తరువాయి 4 లో

# ఏయూను సందర్శించిన అమెరికా వర్సిటీ ప్రెసిడెంట్

**పరస్పర సహకారంపై చర్చ**

**ఏయూలో జరుగుతున్న అభివృద్ధిపై ఆసక్తి**




**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని అమెరికాలోని బ్రాంక్స్ కమ్యూనిటీ కళాశాల ప్రెసిడెంట్ థామస్ ఇంస్కెంజిలితో కూడిని ఆచార్యుల బృందం సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో సమావేశమయ్యారు. పరస్పర ఉపయుక్తంగా నిలచే విద్యార్థుల, ఆచార్యుల కార్యక్రమాలను నిర్వహించడానికి సంసిద్దత వ్యక్తంచేశారు. భవిష్యత్తులో కలసి పనిచేద్దామని నిర్ణయించారు. ఏయూలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను తమలో ఆసక్తిని, ఉత్సుకతను పెంచుతున్నాయన్నారు.

ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ మిస్సోరీ స్టేట్ యూనివర్సిటీ, పర్ద్యు యూనివర్సిటీతో నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరించారు. త్వరలో యూనివర్సిటీ ఆఫ్ వెస్టన్ ఆస్ట్రేలియాతో నిర్వహించే కార్యక్రమాలను తెలియజేశారు. మెషీన్ లెర్నింగ్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ రంగాలలో కలసి పనిచేస్తామన్నారు. విభిన్న దేశాలు, విశ్వవిద్యాలయాలతో తాము కలసి పనిచేయడానికి సిద్దంగా ఉన్నామన్నారు. అనంతరం అతిథులను వర్సిటీ తరపున సత్కరించారు. ఏయూలో ఏర్పాటుచేసిన అమెరికన్ కార్నర్ ఏడాది పూర్తయిన సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాల ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు.

కార్యక్రమంలో అమెరికా ఆచార్యులు పరమిత సేన్, నీల్ ఫిలిప్, షకీల మర్చెంట్, తరేంద్ర ఎఖన్‌కర్, ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, పాలక మండలి సభ్యులు ఆచార్య జేమ్స్ స్టీఫెన్, ఇంచార్జి రిజిస్ట్రార్, అకడమిక్ డీన్ ఆచార్య ఎన్.కిషోర్ బాబు, ప్రిన్సిపాల్స్, డీన్స్ తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులను సమాజానికి చేరువ చేయాలి

**ఏయూ రెక్టార్ ఆచార్య కె. సమత**



**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** విద్యార్థులకు సమాజానికి చేరువ చేయాలని, వారి సామర్థ్యాలు, మేధస్సును సమాజ ఉపయుక్తంగా నిలపాలని ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత అన్నారు. మంగళవారం ఏయూ హెచ్ఆర్‌డిసి కేంద్రంలో డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్‌కు కమ్యూనిటీ సర్వీస్‌లో విద్యార్థులను భాగస్వాములను చేయడంపై ఒకరోజు అవగాహన తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా రెక్టార్ ఆచార్య కె.సమత మాట్లాడుతూ విద్యార్థులు గ్రామాలకు, వార్డులకు వెళ్లి అక్కడ ప్రజల సమస్యలను గుర్తించాలన్నారు. వాటికి పరిష్కారాలు చూపడానికి విద్యార్థులు కృషిచేస్తారని, వారికి తగిన మార్గదర్శకం అధ్యాపకులు అందించాలన్నారు.

సీడీసీ డీన్ ఆచార్య ఎన్.సత్యనారాయణ మాట్లాడుతూ ఉన్నత విద్యామండలి కమ్యూనిటీ సర్వీస్, ఇంటర్న్‌షిప్‌లను తప్పనిసరి చేసాయని, ప్రతీ కళాశాల తమ విద్యార్థులను వీటిలో భాగం చేయాలన్నారు.

తరువాయి 4 లో




# ఏయూలో చదవడమే నా అదృష్టం

**ఆచార్య రోమన్ రెడ్డి గంటా, ఎంఎస్సీ పీహెచ్‌డి, కాన్సాస్ స్టేట్ యూనివర్సిటీ యు.ఎస్.ఎ., ప్రొఫెసర్, డైరెక్టర్ సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ ఫర్ వెక్టర్ బోర్న్ డిసీజెస్**




ఆంధ్ర విశ్వ విద్యాలయంలో చదువుకోవడం పూర్వ జన్మసుకృతం ఇక్కడ విద్యాభ్యాసం చేసిన వారు ఎక్కడ పనిచేసినా మంచి పేరు సంపాదించుకోగలరు. ఏయూ పూర్వ విద్యార్థి యుఎస్ఎ కాన్సాన్ స్టేట్ యూనివర్సిటి ప్రొఫెసర్ రోమన్ రెడ్డి గంటా ఏయూ లుక్స్‌తో ఒక మాట ఏయూలో అడ్మిషన్ పొందాలంటే ప్రతిభావంతులకే సాధ్య పడుతుంది. ఇక్కడ చదివినవారికి ఉచితంగా అన్ని సదుపాయాలు ఉంటాయి. అదే విధంగా మంచి విద్యార్థులకు ఆచార్యుల సహకారం ఉంటుందని అమెరికాలో కాన్సాస్ స్టేట్ యూనివర్సిటీ ప్రొపెసర్ గా పనిచేస్తున్న డాక్టర్ రోమన్‌రెడ్డి గంటా పేర్కొన్నారు.

## కుటుంబ నేపథ్యం

శ్రీకాకుళం జిల్లా ఉమరవెల్లికి చెందిన రోమన్‌రెడ్డి గంటా తండ్రి జి.అప్పలస్వామిరెడ్డి, తల్లి శాంతమ్మ వ్యవశాయ కుటుంబం నుండి వచ్చారు. ఈయనకు ముగ్గురు అన్నదమ్ములు, ఐదుగురు అక్కచెల్లెళ్లు, రోమన్‌రెడ్డి 7వ సంతానం. రోమన్‌రెడ్డిని చదివించేందుకు కుటుంబం చాలా ప్రయాసపడింది. ఒకానొక సమయంలో టి.ఎన్.టి ఉద్యోగం చెయ్యమని తన తండ్రి చెప్పారు. నేను ఏ జాబుకు వెళ్లను నెలకు రూ.100 ఇస్తే నేను ఉన్నత చదువులు చదువుకుంటానని, తండ్రి దగ్గర వాగ్దానం తీసుకొని ఉన్నత చదువులు అభ్యసించారు. మెరిట్‌లో వివిధ స్కాలర్ షిప్‌లతో తాను ఉన్నత విద్యాభ్యాసం చేశారు. 1996 ఏయూ గాంధీ భవనంలో సుహాసిన బిఎస్‌సీ బిఎల్, సైంటిస్ట్‌ను వివాహం చేసుకున్నారు. వీరికి ముగ్గురు సంతానం కాగా డాక్టర్ అశ్రిత సైక్రియాటిస్ట్‌లో ఎండీ చేశారు. రెండో కుమార్తె జనని చార్టెడ్ అకౌంటెన్సీ పూర్తి చేసి, మల్టీమిలియన్ మైక్రో ఫైనాన్స్ వైస్ ప్రెసిడింట్‌గా పనిచేస్తున్నారు. కుమారుడు నీల్ ఎన్‌డిఎ వర్కింగ్ కోఆర్డినేటర్‌గా, ఎంఎస్సీ అనాలటిక్ స్పోర్ట్ డాటా స్పెషలైజేషన్ చేశారు.

## విద్యాభ్యాసం

శ్రీకాకుళం జిల్లా ఉమరవెల్లిలో ప్రాథమిక విద్య అభ్యసించారు. కళింగపట్నం ఎస్‌కె జెడ్‌పీ హైస్కూల్‌లో పదో తరగతి వరకు చదివారు. 1973-75 వరకూ ఇంటర్ పొందూరులో విద్యాభ్యాసం చేశారు. డిగ్రీ శ్రీకాకుళం గవర్నమెంట్ మెన్ డిగ్రీ కాలేజిలో 1975-78 వరకూ చదివారు. పోస్టు గ్రాడ్యుయేట్ ఆంధ్ర విశ్వవిద్యాలయం లో బయోకెమిస్ట్రీ విభాగంలో 1978-80లో ఎంఎస్సీ పూర్తి చేశారు. 1987లో ఆలిండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సెన్సెస్ న్యూ ఢిల్లీలో పీహెచ్‌డీ చేశారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ప్రథమ సంవత్సరం హర్షవర్ధన్, ద్వితీయ సంవత్సరం శ్రీకృష్ణదేవరాయలో వసతి సౌకర్యం పొందాను. ఇక్కడ మా రూమ్మేట్ ఎం.స్వామినాయుడు, శివకుమార్‌లతో కలసి ఉండే వాడిని. స్వామినాయుడు ఎల్‌ఐసీ రీజనల్ డివిజనల్ మేనేజర్‌గాచేసి పదవీవిరమణ చేసారు. శివ కుమార్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌డీన్‌గా ఉంటున్నారు. అలాగే మిగతావిద్యార్థులు కూడా ఎంతో ప్రతిభ సాధించి, ఉన్నత స్థానాలను అధిరోహించారు. వీటంతటికీ కారణం ప్రతిభా వంతులైన ఆచార్యులు, వారి బోధన క్రమశిక్షణ నేర్పడం వలనే మేము ఈ స్థాయికి చేరుకోగలి గాం. ఎల్లప్పుడు విద్యార్థుల భవిష్యత్ గురించి ఆచార్యులు పలు సలహాలు, సూచనలు ఇచ్చే వారు. నాకు అత్యంత సహకారం అందించిన ఆచార్యులలో స్వర్గీయ ప్రొఫెసర్ రమణ ఎంతో ముఖ్యమైన వారు. ఎందుకంటే ఫైనల్ పరీక్షలు జరుగుతున్నప్పుడు నాకు కంటి సంబంధిత సమస్య వచ్చింది. చూడ్డానికి కూడా ఎంతో కష్టంగా ఉండేది. ఈ సమయంలో ఆచార్య రమణ మాస్టారుకు నా పరిస్థితిని వివరించాను తరువాత పరీక్షలు రాసేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసేందుకు ఎంతో కృషి చేశారు. దీంతో ఆయనంటే నాకు ఎంతో అభిమానం. నా గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకొనే వారు. నేను ఆలిండియా యూనివ ర్సిటీ మెడికల్ సైన్సెస్‌లో పరిశోధన చేసినప్పుడు గైడ్‌గా వ్యవహరించిన ప్రొఫెసర్ ఎ. రామయ్య నా జీవితంలో ఎల్లప్పుడూ గుర్తుంటారు. ఆయన ప్రోత్సాహం వలన నేను ఉన్నత స్థానాలు అధిరోహించగలిగాను.



**ఆచార్య రోమన్ రెడ్డి గంటా,**
**ఎంఎస్సీ పీహెచ్‌డి,**
**కాన్సాస్ స్టేట్ యూనివర్సిటీ, యు.ఎస్.ఎ**

## ఉద్యోగ బాధ్యతలు... చేపట్టిన పదవులు

ప్రొఫెసర్ రోమన్‌రెడ్డి గంటా ఎంఎస్సీ పీహెచ్‌డీ అనంతర అమెరికాలోని కాన్సాస్ స్టేట్ యూనివర్సిటీ ప్రొఫెసర్‌గా ఉద్యోగంలో చేరారు. ప్రపంచ ప్రజారోగ్యం, జంతువుల ఆరోగ్య ప్రాముఖ్యత కలిగిన అనేక అభివృద్ధి చెందుతున్న అంటువ్యాధులపై దృష్టి సారించి, పరిశోధన చేశారు. ప్రధానంగా జంతువులకు సంక్రమించే వ్యాధులు చాఫియెన్సిస్, రుమినాంటియం, కానిక్, ఆనాప్లాస్మా జాతులు మార్జినల్, పాగో సైటోఫిలంపై పరిశోధన చేశారు. 2002 నుండి యు.ఎస్.ఎ, ఎన్.ఐ.హెచ్ నిరంతరంగా పరిశోధనకు నిధులు పొందుతున్నారు. ప్రస్తుతం పది మిలియన్ డాలర్ల క్రియాసీల పరిశోధనకు నిధులు కలిగి ఉన్నారు. ప్రాథమిక అనువిధ పరిశోధనకు లక్ష్యంతో అనేక ప్రోజెక్టులు నిర్వహిస్తున్నారు. నిర్బంధ కణాంతర రికెట్‌సీయెల్ పాథోజెన్‌ల కోసం జన్యుశాస్త్రాన్ని అభివృద్ధి చేయడంలో ప్రాధాన్యత సాధించారు. సహజ అతిధేయలలో ఇన్‌ఫెక్షన్‌లను అనుకరించే వివిధ జంతు నమూనాలను అభివృద్ధి చేశారు. కాన్సాయ్ స్టేట్ యూనివర్సిటీ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న ఈయన పరిశోధనకు గాను, 20 మిలియన్ల డాలర్లు, వెచ్చించారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్(యు.ఎస్.ఎ) ఎన్‌ఐహెచ్ ఆర్‌ఓ-1 గ్రాంట్లు కూడా పొందారు. టిక్ బర్న్ రికెట్‌సియల్ వ్యాదుల యొక్క వ్యాధికారక వ్యాక్సిన్ అభివృద్ధిని పరిశోధించడానికి అతను 2015లో కె.ఎస్.యూనివర్సిటీలోని కాలేజి ఆఫ్ వెటర్నరీ మెడిసిన్‌లో, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ వెక్టర్ - బోర్న్ డిసేజెస్(సి.ఇ.వి.బి.డి) స్థాపించారు. ఇదే సంవత్సరంలో స్థాపించిన ఐటీ వ్యవస్థాపక డైరెక్టర్‌గా కూడా పనిచేస్తున్నారు. ఈయన అధ్యయనాలు, రికెట్‌సియల్ వ్యాధికారక పరమాణు నిర్మాణాలపై పరిశోధన చేశారు. ఈయన పలు పరిశోధన పత్రాలు పీర్ రివ్యూడ్ సైంటిఫిక్ పబ్లికేషన్ అయ్యా యి. శాస్త్రీయ పరిశోధనలో 12 పుస్తక అధ్యాయాలు జాతీయ అంతర్జాతీయ ప్రాముఖ్యత సాధించుకున్నారు. ఇప్పటికే 100కు పైగా పీర్ రివ్యూడ్ సైంటిఫిక్ పేపర్లు ప్రచురించారు. అనేక జాతీయ, అంతర్జాతీయ సమావేశాల్లో ప్రసంగించారు. పలు పేటెంట్లు కూడా సాదించారు. యు.ఎస్.ఎ ప్రతిష్టాత్మక సైంటిఫిక్ గ్రేంట్ రివ్యూ, ప్యానెల్స్‌లో పనిచేస్తు న్నారు. అంతర్జాతీయ శాస్త్రీయ రచనలు ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉన్నాయి. పలు సంపాదకీయ బోర్డుల్లో పాల్గొన్నారు. ఆసియాలో ఉన్న వివిధ దేశాలతో పాటు దక్షిణ అమెరికాలో అనేక విశ్వ విద్యాల యాల్లో అద్యాపక సహకారాన్ని అందిస్తు న్నారు.



## విద్యార్థులకు ఒక మాట

విద్యార్థుల్లో క్రియేటివిటీ థాట్స్ ఉండాలి. నిరంతరం చదువుకు ప్రాధాన్యత ఇచ్చి ఒక గోల్ ఏర్పాటు చేసుకోవాలి. నిరంతరం తాను అభివృద్ధి కోసమే ఆలోచించాలి. బుద్ధుడు చెప్పిన ఫిలాసఫీ ప్రకారం బ్యాలెన్స్ ఉండాలి. ఆదర్శమైన ఆలోచనలు, ఐదేళ్ల భవిష్యత్తు గురించి ఆలోచన పెంచుకోవాలి సమస్యలు వచ్చినా అధిగమించి, పైకి ఎదగాలి. విద్యార్థి కున్న డ్రీమ్స్ అపేయకూడదు. ఎదుర్కొనాలి. చివరకు సెల్ఫ్ కాన్ఫిడెన్స్ ఉండాలి.

## యూనివర్సిటీకి సహకారం

ఆంధ్రా యూనివర్సిటీ పూర్వ విద్యార్థిగా యూనివర్సిటీ అభివృద్ధికి ఎల్లప్పుడూ సహకరిస్తాను. విజిటింగ్ ప్రొఫెసర్‌గా వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ఆహ్వానించారని, నేను యూఎస్ఎ నుండి ఆన్‌లైన్‌లో విద్యార్థులకు పాఠాలు చెప్పేందుకు ముందుంటానన్నారు. గతంలో సైన్స్ కాలేజికి ప్రతిభ గల విద్యార్థికి ప్రోత్సాహం కల్పించే విధంగా ఎండోమెంట్ ఫండ్ రూ.2 లక్షలు అందజేశానన్నారు.







# ఈ వారం డాక్టరేట్లు

## వృక్షశాస్త్ర విభాగంలో నీలిమకు డాక్టరేట్




**ఏయూ న్యూస్, సెప్టెంబర్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం వృక్షశాస్త్ర విభాగంలో రౌతు నీలిమకు ఏయూ డాక్టరేట్ లభించింది. ప్రొఫెసర్ బి.సుజాత, ప్రొఫెసర్ బి.వెంకటేశ్వరరావల పర్యవేక్షణలో నల్లమల అటవీ ప్రాంతంలో ఉండే అరుదైన మిసెల్‌టో మొక్కల ఔషధ విలువలను పై చేసిన పరిశోధనకు గాను సుజాతకు డాక్టరేట్ లభించాంది. ఈ మేరకు ఆంధ్ర విశ్వవిద్లాయం వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి పీహెచ్‌డీ ప్రొసీడింగ్స్ అందజేసి అభినందించారు.

## కామర్స్ అండ్ మేనేజిమెంట్ విభాగంలో పావనికి డాక్టరేట్



**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్రవిశ్వ విద్యా లయం కామర్స్ అండ్ మేనేజిమెంట్ విభాగంలో గాడి పావనికి ఏయూ డాక్టరేట్ లభించింది. జాయింట్ రిసెర్చ్ డైరెక్టర్ ప్రొఫెసర్ పి.అరుణ్‌కుమార్, పర్యవేక్షణలో గాడి పావని చేసిన పరిశోధనకు గాను ఏయూ డాక్టరేట్ అందజేసింది. ఈ మేరకు ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి పీహెచ్‌డీ ప్రొసీడింగ్స్ అందజేసి అభినందించారు.

## కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్ ఇంజీనీరింగ్ విభాగంలో కనక రఘు శ్రీరామ్‌కు డాక్టరేట్




**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్రవిశ్వ విద్యా లయం కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్ ఇంజనీరింగ్ విభాగం లో కనక రఘు శ్రీరామ్‌కు డాక్టరేట్ లభించింది. సీఎస్ ఎస్ విబాగం ఆచా ర్యులు అసోసియేట్ ప్రొఫెసర్ కొండపల్లి వెంకట రమణ, ప్రొఫెసర్ డాక్టర్ ఎం.రామకృష్ణమూర్తి(అనిట్స్ కాలేజి ఆఫ్ ఇంజనీరింగ్) పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను ఈ డాక్టరేట్ లభించింది. ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వ.జి.డి ప్రసాదరెడ్డి తన ఛాంబర్‌లో కనక రఘు శ్రీరామ్‌కు పీహెచ్‌డీ ప్రొసీడింగ్స్ అందజేసి అభినందించారు.

## ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగంలో రేగిడి సునీతకు డాక్టరేట్




**ఏయూ న్యూస్, సెప్టెంబర్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ విభాగంలో విశ్వేశ్వరాయ పీహెచ్‌డీ స్కీం పరిశోధక విద్యార్థి రేగిడి సునీతకు డాక్టరేట్ లభించింది. ఈసీఈ విభాగం ఆచార్యులు ప్రఫెసర్ పి.వి. శ్రీదేవి పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను సునీతకు డాక్టరేట్ లభించింది. ఆంధ్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి తన ఛాంబర్‌లో సునీతకు పీహెచ్‌డీ ప్రొసీడింగ్స్ అందజేసి అభినందించారు.

## భౌతిక శాస్త్ర విభాగంలో పి.వెంకట రమణకు డాక్టరేట్




**ఏయూ న్యూస్, సెప్టెంబర్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం భౌతిక శాస్త్ర విబాగంలో పరిశోధక విద్యార్థి పి. వెంకటరమణకు డాక్టరేట్ లభించింది. భౌతిక శాస్త్ర విభాగం ఆచార్యులు ప్రొఫెసర్ వై.రామకృష్ణ, ప్రొఫెసర్ కె. చంద్రమౌళి పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను ఈ డాక్టరేట్ లభించింది. ఆంధ్రా యూనివర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి తన ఛాంబర్‌లో పి.వెంకటరమణకు పీహెచ్‌డీ ప్రొసీడింగ్స్ అందజేసి అభినందించారు.

## న్యాయశాస్త్ర లో పరిశోధన చేసిన ద్వారం పూడి సోనికి డాక్టరేట్



**ఏయూ న్యూస్, సెప్టెంబర్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం న్యాయ శాస్త్ర పరిశోదన విద్యార్థి, న్యాయమూర్తి ద్వారంపూడి సోనికి డాక్టరేట్ లభించింది. కాకినాడ జిల్లా గొల్లల మామిడాడకు చెందిన సోని ప్రస్తుతం భీమవరంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగా పనిచేస్తున్నారు. ఆంధ్ర విశ్వ విద్యాలయంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ న్యాయ కళాశాల ఆచార్యులు కె.సీతామాణిక్యం పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను ద్వారంపూడి సోనికి డాక్టరేట్ ప్రదానం చేశారు.

## రసాయన శాస్త్ర విభాగంలో కొండపల్లి భార్గవికి డాక్టరేట్



**ఏయూ న్యూస్, సెప్టెంబర్:** ఆంధ్ర విశ్వ విద్యాలయం రసాయన శాస్త్ర పరిశోదన విద్యార్థి కొండపల్లి భార్గవికి డాక్టరేట్ లభించింది. రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ పి. శ్యామల పర్యవేక్షణలో భార్గవికి చేసిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి తన ఛాంబర్‌లో పీహెచ్‌డీ ప్రొసీడింగ్స్ అందజేసి అభినందించారు.

# ఇంటర్న్‌షిప్‌కు ప్రతీ విద్యార్థి నమోదు చేసుకోవాలి

### వివరాలు అందించడంలో కళాశాలలు అలక్ష్యం వహించవద్దు

### ఏయూలోని స్టార్టప్ వ్యవస్థలను అనుబంధకళాశాలలు సద్వినియోగం చేసుకోవాలి

### ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి




**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఇంటర్న్‌షిప్‌కుప్రతీ విద్యార్థి తన వివరాలు నమోదు చేసుకోవాలని,దీనిపై కళాశాలల నిర్వహకులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. శనివారం ఏయూ సెనేట్ మందిరంలో ఏయూ అనుబంధ కళాశాలల యాజమాన్యాలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన విద్యా విధానం ఇంటర్న్‌షిప్‌ను విద్యలో భాగం చేయాలని సూచించిందన్నారు. కేవల పుస్తక జ్ఞానాన్ని అందిస్తే సరిపోదని, దీనికి నైపుణ్యాలను జోడించడం ఎంతో అవసరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముందుగానే దీనిని గుర్తించి విద్యా విధానంలో దీనిని భాగం చేసిందన్నారు. అనుబంధ కళాశాలలో విశ్వవిద్యాలయంలో భాగమేనన్నారు. అందరూ సమిష్టిగా విద్యార్థుల అభ్యున్నతికి కృషిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఏయూలో త్వరలో ఐదు రకాల ఇంక్యుబేషన్ సెంటర్‌లను ఏర్పాటు చేస్తున్నామని, నూతన ఆలోచనలతో పనిచేసే విద్యార్థులను ప్రోత్సహించడం, వీటిని వారికి ఉపయుక్తంగా నిలపడం ఎంతో అవసరమన్నారు. ఏయూలో ఏర్పాటు చేస్తున్న ఇంక్యుబేషన్ సెంటర్‌ల సేవలను అనుబంధ కళాశాలల విద్యార్థులు సైతం సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, ఇంచార్జి రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.కిషోర్ బాబు, సీడీసీ డీన్ ఆచార్య ఎన్.సత్యనారాయణ, కంప్యూటర్ సెంటర్ సంచాలకులు ఆచార్య కె.రమాసుధ తదితరులు పాల్గొన్నారు.



## ఎడ్యుకేషన్ విభాగంలో వెంకట సురేష్‌కు డాక్టరేట్




**ఏయూ న్యూస్, సెప్టెంబర్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం ఎడ్యుకేషన్ విభాగం పరిశోధక విద్యార్థి కె. వెంకట సురేష్‌బాబుకు డాక్టరేట్ లభించింది. విభాగం ఆచార్యులు డాక్టర్ టి.షారోన్ రాజు పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను సురేష్ బాబుకు డాక్టరేట్ లభించింది. ఈ మేరకు ఆంధ్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి తన ఛాంబర్‌లో పీహెచ్‌డీ ప్రొసీడింగ్స్ అందజేసి అభినందించారు.

# విశ్వ విద్యాలయాలు నవ్య ఆవిష్కరణలకు వేదికలు

▶▶ మొదటి పేజీ తరువాయి

ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నా మన్నారు. 2016లో దేశంలో 471 స్టార్టప్‌లు మాత్రమే ఉండేవని, నేడను 75 వేలకుపైగా స్టార్టప్‌లు ఉన్నాయన్నారు. విద్యాసంస్థలు, పరిశ్రమల అనుసంధానం, సమన్వయం గణనీయంగా పెరిగాయ న్నారు. గ్లోబల్ ర్యాంకింగ్స్‌లో భారతీయ విద్యాసంస్థలు ముందుంటున్నాయన్నారు. ప్రతిష్టాత్మక జాతీయ విద్యా సంస్థల్లో చదవుకున్న అధికశాతం మంది విద్యార్థులు నేడు మన దేశంలో స్థిరపడం జరుగుతోందన్నారు. గతంలో కేవలం ఐటి, ఐటిసి రంగాలలో అత్యధిక శాతం మంది పనిచేసేవారని, నేడు విభిన్న రంగాలలో యువత పనిచేయడం జరుగుతోందన్నారు. గతంలో రక్షణ రంగంలో అధికంగా దిగుమతులు ఉండేవని, నేడు పరిస్థితి పూర్తిగా మార్పు చెంది ఎగుమతులు చేసే స్థాయికి భారత్ ఎదిగిందన్నారు. భారతీయ సాంకేతిక శక్తిని ప్రపంచానికి చాటామన్నారు. యువతనేడు విలువైన సంపదగా నిలుస్తోందన్నారు. ముందుగా ఏయూ జియో ఇంజనీరింగ్ విభాగం విద్యార్థుల డ్రోన్ సర్వే మ్యాపింగ్ నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని సతీష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏయూ విద్యార్థులు స్వయంగా డ్రోన్‌లను తయారు చేయాలని, ఎక్కువ గాలులను తట్టుకునే విధంగా వీటి రూపకల్పన జరగాలని సూచించారు. స్తానికంగా భౌగోళిక సమస్యలకు పరిష్కారాలను అందించే విధంగా సాంకేతికతను అభివృద్ధిపరచాల న్నారు. డిఆర్‌డిఓతో కలసి పనిచేయా లన్నారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డిమాట్లాడుతూ నేడు దేశీయంగా తయారు చేస్తున్న ఉత్పత్తులు ప్రపంచ వ్యాప్తంగా పేరుగాంచుతు న్నాయన్నారు. వెలకట్టలేని విలువైన సంపదగా భారతీ య విద్యార్థులు నిలుస్తాం న్నారు.

ఆంధ్రవిశ్వవిద్యా లయం ఇంక్యుబేషన్, ఇన్నోవేషన్‌కు అత్యధిక ప్రాధాన్య తను ఇస్తోందన్నారు. ఏయూలో ఏర్పాటుచేస్తున్న టెక్, ఫార్మ, మెరైన్, ఫుడ్ స్టార్టప్, ఇంక్యుబేషన్‌ల వివరాలు తెలియజేశారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, ఇంచార్జి రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.కిషోర్‌బాబు, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ పేరి శ్రీనివాస రావు, ప్రిన్సిపాల్స్ ఆచార్య వై.రాజేంద్ర ప్రసాద్, ఎస్.కె భట్టి, ఆచార్య కె.విశ్వేస్వర



రావు,ఆచార్య టి.శోభశ్రీ, ఆచార్య వి.విజయలక్ష్మి, డీన్‌లు, ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థుల ప్రశ్నలకు సతీష్ రెడ్డి సమాధా నాలిచ్చారు. అనంతరం వర్సిటీ తరపున సతీష్ రెడ్డిని సత్కరించారు.

# విదేశీ విద్య ఉద్యోగాలపై ఫార్మా విద్యార్థులకు అవగాహన



**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్ర విశ్వవిద్యాయలం ఫార్మసీ విభాగంలో విదేశాలలలో ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు అనే అంశంపై సెప్టెంబర్ 26న అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫార్మసీ విభాగం ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వై.రాజేంద్ర ప్రసాదర్, ప్లేస్‌మెంట్ ఇన్‌ఛార్జి డాక్టర్ పి.శైలజ ఇతర ఆచార్యులు పాల్గొన్నారు. ప్రొఫెసర్

## వర్చువల్ విధానంలో అవగాహన కల్పించిన పూర్వ విద్యార్థులు

వి.సుబ్బారావు ఆడిటోరియంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వై. హిమ(యు.ఎస్.ఎ), కె.బాధురి(కెనడా), ఎం. వివేకానంద(కెనడా), ఎన్ రఘునాథ్ వర్చువల్ విధానంలో పాల్గొని, వారి అనుభవాలను, సలహాలు, సూచనలు అందించి, విద్యార్థులు అడిగే సందేహాలకు సమాధానాలిచ్చారు. ఇందులో భాగంగా ఫార్మాడి, బి.ఫార్మసీ, ఎం.ఫార్మసీ విద్యార్థులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల సమావేశం నిర్వహణపై సమీక్ష

## డిసెంబర్‌లో నిర్వహించేందుకు నిర్ణయం



**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం పూర్వవిద్యార్థుల సంఘం వార్షిక సమావేశం నిర్వహణపై అధికారులు సమీక్షించారు. ఏయూ పూర్వవిద్యార్థుల సంఘం సమావేశ మందిరంలో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి, సంఘం చైర్మన్ ఆచార్య బీల సత్యనారాయణ అద్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పూర్వవిద్యార్థుల వార్షిక సమావేశాన్ని డిసెంబర్ మాసంలో నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. సమావేశ తేదీ, ముఖ్య అతిధి ఎంపిక తదితర అంశాలపై సభ్యులు తమ అభిప్రాయాలు తెలియజేశారు. సమావేశం ప్రత్యక్షంగా నిర్వహించడం, వర్చువల్‌గా నిర్వహించడం అనే అంశాలు చర్చకు వచ్చాయి. ముఖ్య అతిధి, విశిష్ట అతుధుల ఆహ్వానం తదితర అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు ఆచార్య బి.మోహన వెంకట రామ్, డాక్టర్ కుమార్ రాజ, రెక్టార్ ఆచార్య కె.సమత, ఏ.చంద్రశేఖర్, జిఎంఆర్ ప్రతినిధులు భువన, రాంకీ తదితరులు పాల్గొన్నారు.

# విలేకరులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలి




## మరో ఐదేళ్లలో ఆధునిక సాంకేతిక విప్లవం
## ఇక మీదట క్షణాల్లోనే కోరుకున్న సమాచారం
## జర్నలిస్టుల శిక్షణా తరగతులలో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి

**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** రానున్న ఐదేళ్లలో ప్రపంచ వ్యాప్తంగా సాంకేతిక విప్లవం చోటు చేసుకోనుందని, అయితే సకాలంలో సాంకేతికతను అందిపుచ్చుకుంటేనే భవిష్యత్తు ఉంటుందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి అన్నారు. సెప్టెంబర్ 23న నగరంలోని మేఘాలయ హెటల్లో ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇండియన్ డాటా పోర్టల్ ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులకు ముఖ్య అతిథిగా వీసీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రతి విషయం ఇంటర్‌నెట్‌తో అనుసంధానమై ఉందన్నారు. వార్తా సేకరణ, ప్రచురణ, ప్రసారాలు కూడ సాంకేతికంగా ఇంటర్‌నెట్ మీద ఆధారపడి ఉన్నాయన్నారు. ఒకప్పుడు వార్తా పత్రికలు, టెక్స్ట్, తరవాత పిక్చర్స్, దాని తరువాత వీడియో రూపంలోకి పరివర్తన చెందాయన్నారు. భవిష్యత్తులో మానవ మస్తిస్కంలోని ఊహలను, అభిప్రాయాలను సైతం సంకేతాలుగా మార్చే నైపుణ్యం అభివృద్ధి చెందుతుందన్నారు. పాశ్చాత్య దేశాల్లో ఈ దిశగా అప్పుడే ముందడుగు పడిందన్నారు. ఐదేళ్లలో అనేక మార్పులు చోటు చేసుకుంటాయని వీటన్నిటినీ దృష్టిలో పెట్టుకొని జర్నలిస్టుల కాలంతో పాటు అభివృద్ధి చెందుతున్న ఆధునిక సాంకేతికతను వేగంగా అందిపుచ్చుకోవాలన్నారు.

ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ సీనియర్ కన్సల్టెంట్ దీప్తి సోని తొలుత ఇండియా డాటా పోర్టల్ ద్వారా కావలసిన సమాచారాన్ని ఎలా పొందాలి అనే విషయమై వీడియో ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ కన్సల్టెంట్ సీనియర్ పాత్రికేయులు ఎం.సోమశేఖర్ మాట్లాడుతూ మరో పదేళ్ల వరకూ పత్రికలకు ఢోకా లేదన్నారు. యదార్థంతో కూడుకున్న వార్తలను అందించనంత వరకూ పత్రికల మనుగడకు ఇబ్బందిలేదని పేర్కొన్నారు. ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడుతూ డిసెంబర్ నాటికి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసే అవకాశాలున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం అతిథులను జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు ఘనంగా సత్కరించారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ నగర అధ్యక్షుడు పి.నారాయణ్, బ్రాడ్ కాస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇరోతి ఈశ్వరరావు, పలు ప్రాంతాలకు చెందిన పాత్రికేయులు పాల్గొన్నారు.



# విద్యార్థులను సమాజానికి చేరువ చేయాలి

▶▶ మొదటి పేజీ తరువాయి




వీటిపై కళాశాలలు అలక్ష్యం వహించరాదన్నారు.

శిక్షణ తరగతుల సమన్వయకర్త ఆచార్య ఎన్.ఏ.డి పాల్ మాట్లాడుతూ కరికులంలో వీటిని భాగం చేయడం జరిగిందన్నారు. మూడు సంవత్సరాలు మూడు విభిన్నమైన కార్యక్రమాలలో విద్యార్థులు భాగం కావడం జరుగుతుందన్నారు. తద్వారా వారికి ప్రత్యక్ష జ్ఞానం, మెరుగైన అవగాహన ఏర్పడతాయన్నారు.

# ఉన్నత విద్యకు సమత కళాశాల






ఏయూ న్యూస్, సెప్టెంబర్ : విశాఖ ఎంవీపీ కాలనీలో సమత డిగ్రీ కళాశాల ఎ.ఐ.టి.సి.ఇ అనుమతితో 1992లో స్థాపించారు. 2 ఎకరాల విస్తీర్ణంలో అతి పెద్ద భవనంలో సువిశాలమైన తరగతి గదులు, ప్రత్యేక కంప్యూటర్ ల్యాబ్, రసాయన, భౌతిక శాస్త్ర ప్రయోగశాల, క్రీడా మైదానం కలిగి ఉంది. ఆంధ్ర విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న ఈ కళాశాల 1200 మంది విద్యార్థులకు గ్రాడ్యుయేషన్, పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సులు అందిస్తూ సమతా డిగ్రీ కాలేజి అగ్రస్థానంలో నిలిచింది. ఈ కళాశాలలో మేనేజిమెంట్ కోర్సు ప్రత్యేక స్థానం కలిగి బి.బి.ఏ, ఎంబీఏ కోర్సు చేసిన విద్యార్థులు నూటికి నూరు శాతం ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని, కళాశాల డైరెక్టర్ ప్రాముఖ్యత కలిగి ఉంది.

## గ్రాడ్యుయేట్ పిజీ కోర్సులు

సమతా కళాశాల గ్రాడ్యుయేట్, పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులు చేసేందుకు విద్యార్థులు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు. ఎంబీఏ, బీబీఏ, బీకాం, ఎంఎస్సీ, బీఎస్సీ, బీఎస్సీ కంప్యూటర్స్, బీఎస్సీ న్యూట్రిషన్ డైట్, బీఎస్సీ కెమిస్ట్రీ, స్టేటస్టిక్స్, బోటనీ ఫిజిక్స్, మేథమెటిక్స్, తదితర కోర్సులు విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయి. ప్రతి తరగతికి తగ్గట్టు ఫ్యాకల్టీ ఏర్పాటు చేశారు. ఐసెట్ ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులతో ఎంబీఏ కోర్సు అడ్మిషన్ కల్పిస్తున్నారు. అలాగే డిగ్రీ, పీజీలలో ఏయూ నిర్వహించిన ఆసెట్ పరీక్షలలో ర్యాంకులు పొందిన వారికి అడ్మిషన్లు కల్పిస్తున్నారు. అలాగే విదేశీ విద్యార్థులు సైతం ఇక్కడ అడ్మిషన్ పొందేందుకు ఉత్సాహం చూపుతున్నారు.

ప్రభుత్వం అందజేస్తున్న ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇక్కడ చదువుకొనే విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంది. తద్వారా విద్యార్థులు ఉన్నత చదువులకు ఆస్కారం కలిగింది. అలాగే ఇక్కడ చదువుకున్న పూర్వ విద్యార్థులు ఉన్నత ఉద్యోగాలు సైతం సాధించారు.









## సమత కళాశాల క్రీడలకు ప్రత్యేకత

సమత కళాశాలలో క్రీడాకారులు ప్రతిభ చూపుతున్నారు. సౌత్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ, ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ స్థాయిలో నిర్వహించే క్రీడా పోటీలకు ఆంధ్ర విశ్వవిద్యాలయం తరపున సమత కళాశాల విద్యార్థు పాల్గొని పతకాలు సాధించారు. ఇంటర్ కాలేజియేట్ హాకీ పోటీల్లో వరుసగా ఆరేళ్ల పాటు, డబుల్ హాట్రిక్ సాధించి ఛాంపియన్ షిప్ సాధించారు. అలాగే చదరంగం, బ్యాడ్మింటన్, కబడ్డీ తదితర క్రీడల్లో ప్రతిభ కనబరచి ఛాంపియన్ షిప్ కైవశం చేసుకున్నారు.

## ఎన్ఎస్ఎస్‌లో సేవా కార్యక్రమాలు

ఆంధ్ర విశ్వవిద్యాలయం అనుబంధంగా ఉన్న ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు విరివిగా నిర్వహిస్తున్నారు. బీచ్ రోడ్‌లో స్వచ్ఛందంగా విద్యార్థులు శ్రమదానం చేసి, చెత్త తొలగించారు. అక్షరాశ్యతపై గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు, వరల్డ్ ఎర్త్ డే, ప్రపంచ ఆరోగ్య దినోత్సవం, మహిళా దినోత్సవం, స్వతంత్ర్య సమరయోధులు జయంతి వేడుకలతో పాటు, వివిధ సామాజిక కార్యక్రమాలు నిర్వహించి, విద్యార్థులు మంచి పేరు తెచ్చుకున్నారు.

## మేనేజిమెంట్‌లో గైడ్‌షిప్

ఆంధ్ర విశ్వవిద్యాలయం మేనేజి మెంట్ స్టడీస్, ఆధ్వర్యంలో సమత కళాశాల మేనేజిమెంట్ కోర్సు ఫ్యాకల్టీ ముగ్గురికి గైడ్ షిప్ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయరవీంద్ర అభినందనలు తెలిపారు. తమ కళాశాలకు వైస్ ఛాన్సలర్‌గా ఉన్న ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి గైడ్‌షిప్ ఇవ్వడం జరిగిందని, రీసర్చ్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్. మాధవిలత, ప్రొఫెసర్ మురళీకృష్ణ, ప్రొఫెసర్ జి. హేమలతలు కలిపి 18 మంది పరిశోధకులు కలిగి ఉన్నారన్నారు. ఇప్పటికే కొంత మందికి పీహెచ్‌డీ అవార్డులు అందుకున్నారు.

## ఆంధ్ర విశ్వవిద్యాలయం బెస్ట్ యూనివర్సిటీ



ప్రపంచంలోనే ప్రఖ్యాతి గాంచిన విశ్వవిద్యాలయం ఇక్కడ చదువుకున్న పూర్వ విద్యార్థులు దేశ విదేశాల్లో ఎంతో ప్రతిభావంతులుగా ఎదిగి, మంచి ఉపాధి అవకాశాలు పొందారు.

–రీసెర్చ్ డైరెక్టర్
ప్రొఫెసర్ ఎస్. మాధవిలత







6వ పేజీలో మరిన్ని ఫోటోలు



# సమత డిగ్రీ కళాశాల వివిధ సామాజిక కార్యక్రమాలలో పాల్గొన్న విద్యార్థులు, అధ్యాపకులు, ఆచార్యులు










































# ఘనంగా చిలకమర్తి జయంతి వేడుకలు

ఏయూ న్యూస్, సెప్టెంబర్ : ఆంధ్ర విశ్వవిద్యాలయం తెలుగు విభాగం ఆధ్వర్యంలో పద్యకవి కళాప్రపూర్ణ శ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహంపంతులు జయంతి వేడుకలు నిర్వహించారు. తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య జర్రా అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా చిలకమర్తి చిత్రపటానికి ఆచార్యులు, పరిశోధక విద్యార్థులు, స్నాతకోత్తర విద్యార్థులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ సాహితీవేత్త, విశాఖ సారస్వత వేదిక అధ్యక్షులు మరియు బి వి కె కళాశాల తెలుగు విభాగం పూర్వ శాఖాధ్యక్షులు డా దామెర వేంకట సూర్యరావు మాట్లాడుతూ ఆనాడు రాజమహేంద్రవరం, విజయనగరం రెండూ కూడా సాహిత్య సాంస్కృతిక కళా రంగాలకు వేదికగా ఉన్నాయని రాజమహేంద్రవరం సంప్రదాయ సాహిత్యానికి పట్టుగొమ్మగా ఉన్నప్పటికీ సమాజంలోని మూఢవిశ్వాసాలు ప్రజల జీవితాలను అస్థిరపరుస్తున్న దుస్థితిని గ్రహించి కందుకూరి వీరేశలింగం పంతులు గారు సరళసుందరైన భాషతో, విద్యా సౌగంధాన్ని వెదజల్లుతూ సాహిత్యంలో వివిధ ప్రక్రియలను ఆలంభనగా చేసుకొన రచనలు చేసారని అదే విధంగా విజయనగరంలో గురజాడ సమాజానికి అడుగుజాడై నూతన దృక్పథంతో వ్యవహారిక భాషా సౌందర్యాన్ని తన రచనల్లో పొందుపరుస్తూ సమాజ రుగ్మతలపై కవితాఖడ్గాన్ని ఝుళిపించారని ఈ ఇద్దరి సంస్కర్తల ఆలోచనా విధానాన్ని తన హృదయపై ముద్రించుకొని రచనలు చేసి సమాజదృకోణాన్ని మార్చిన వ్యక్తి చిలకమర్తి అని కొనియాడారు. వారి రచనల్లో సంఘసంస్కరణ దృక్పథంతో పాటు దళితాభ్యుదయ కాంక్ష కనిపిస్తుందన్నారు. కందుకూరి గారు స్త్రీలకోసం పరితపించి బాలికాపాఠశాలలు ఏర్పాటుచేస్తే చిలకమర్తి దళితులకోసం పాఠశాలలు ఏర్పాటు చేసి అందులో దళిత అధ్యాపకులను నియమించిన ఘనత చిలకమర్తి దేనన్నారు. అంతేగాదు చదువుకోలేని వయస్సు పైబడిన వారి కోసం స్వాతంత్ర్యానికి పూర్వమే వయోజన విద్యాకేంద్రాలను ఏర్పాటుచేసిన విద్యాప్రదాత అని వివరించారు. వారికి తక్కువ వయస్సులోనే అంటే 30 వయస్సులోనే రేచీకటి కారణంగా ఇబ్బందులకు గురైనప్పటికీ మనస్సుకు ఏటువంటి రేచీకటి లేదని తన హృదయాభావనలను అక్షరబద్ధంచేసి సమాజ దిశానిర్ధేశానికి మార్గదర్శకుడై బ్రిటిష్ వాళ్ళు భారతదేశాన్ని పిల్చిపిప్పిచేస్తున్న వైనాన్ని "భరతఖండబు చక్కనిపాడియావు"వంటి గేయంలో యావత్ భారతీయుల హృదయ స్పందన తెలియజేసిన మొదటి జాతీయకవి అని తెలియజేసారు. వారి రచనల్లో ప్రతి రచన సమాజ స్పృహను తట్టిలేపే విధంగా ఉంటా యని ఆయన చారిత్రక నాటకాలు వ్రాసినా, ప్రహసనాలను ప్రతిష్టించినా, నవలా సాహిత్యం సృష్టించినా, పద్యకవిత్వంతో ప్రతిసృష్టి చేసినా, జీవితయాత్ర లతో ప్రయాణించినా అందులో సంస్కరణ దృక్పథమే కన్పిస్తుందన్నారు. చిలకమర్తి జాతీయోద్యమ ప్రభావంతో అనేక చారిత్రిక నాటకాలు రాస్తే అందులో గయోపాఖ్యానం అజరామరమై వెలుగొందిందని అనాడే ఆ నాటక ప్రతులు లక్షకు పైగా అమ్ముడు పోయాయంటే ఆ నాటకం సమాజంపై ఎంతబుప్రభావానికి గురిచేసిందో అర్ధం చేసుకోవచ్చాన్నారు. నేటి సమాజ దుస్థితికి, సోమరిపోతుల విన్యాసలకు, ఉబుసుబోకు కబుర్లు చెబుతూ మనుషులను తన మాయమాటలతో ఏవిధంగా జీవిస్తారో. వారు ఎదుటివారిని ఏ విధం గా బలి చేసి తమ జీవనాన్ని సాగిస్తారో కళ్లకు కట్టినట్లు చిత్రించిన నవల గణపతి. తెలుగు సాహిత్యంలో వచ్చినటువంటి మొట్టమొదట హాస్య నవల గా దీనిని అభివర్ణించవచ్చు. ఈ నవల్లో కథానాయకుడు గణపతి రకరకాల ఉద్యోగాలు చేస్తూ దేంట్లో స్థిరంగా ఉండక సమాజాన్ని ఏ విధంగా దోచుకుంటున్నాడో వివరిస్తూ అటువంటి వారికి దూరంగా ఉండాలని అందుకే ప్రధాన సాధనం విద్యే అని సమాజానికి కనువిప్పు కలిగించారన్నారు. వందల సంవత్సారాలు గడిచినప్పటికీ వారి వ్యక్తిత్వాన్ని,రచనల్ని గుర్తుచేసుకోవటానికి కారణం వాటిలో మానవజీవతానికి ఉపయోగపడే జీవామృతపు బోధనలు ఉండటమే ప్రధానకారణం అన్నారు.

వారిరచనలలో రచనా శిల్పం, సమాజ శిల్పం సమపాళ్ళలో మేళవించ బడ్డాయని గాలి,నీరు,వెలుతురు వలె వారరచనల్లో నబోధ ఇమిడిఉందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అయ్యగారి సీతారత్నం, డాక్టర్ అన్నంశెట్టి ఈశ్వరమ్మ, డాక్టర్ బూసి వెంకటస్వామి, డాక్టర్ కట్టెపోగు రత్నశేఖర్, డాక్టర్ పెండ్యాల లావణ్య,శ్రీ ఆతుకూరి వెంకటేశ్వర్లు(యోగి), బోధనేతర సిబ్బంది మరియు పరిశోధక విద్యార్థులు, స్నాతకోత్తర విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం పలువురు విద్యా వేత్తలను సత్కరించారు.

# ఆరోగ్య జీవనం మన విధానం కావాలి

▶ ఐఏఎస్ఇ ప్రిన్సిపాల్ ఆచార్య టి.శోభశ్రీ ▶ ఆదివాసీ ఆహార మేళా నిర్వహణ

ఏయూ న్యూస్, సెప్టెంబర్ : ఆరోగ్య జీవనం మన విధానం కావాలని ఇనిస్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్ ఇన్ ఎడ్యుకేషన్(ఐఏఎస్ఇ)ప్రిన్సిపాల్ ఆచార్య టి.శోభశ్రీ అన్నారు. సోమవారం ఉదయం ఏయూ ఐఏఎస్ఇ జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ట్రైబల్ ఫుడ్ ఫెస్టివల్‌ను నిర్వహించారు. ఆదివాసీ మహిళలు, బాలల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వారు తినే ఆహారంలో పోషకాలను కలిగిన పదార్థాల తయారీ నిర్వహించారు. ఏయూల బిఈడి, ఎంఈడి చదువుతున్న ఆదివాసీ విద్యార్థులు స్వయంగా పలు ఆహార పదార్థాలను తయారు చేసి ప్రదర్శించారు. వీటిని అతిధులు రుచిచూసి విద్యార్థులను అభినందించారు. ఆహార పదార్థాలను తయారుచేసే విధానం, వాటిలోని పోషకాలు తదితర వివరాలు విద్యార్థులు వివరించారు. అనంతరం ఆదివాసీ సాంప్రదాయ నృత్యం థింసాను విద్యార్థులు ప్రదర్శించారు. కార్యక్రమంలో దూరవిద్య సంచాలకులు ఆచార్య కె.విశ్వేస్వర రావు, మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.కె భట్టి, పాలక మండలి సభ్యురాలు క్రిష్ణ మంజరి పవార్, ఆచార్య టి.షారోన్ రాజు, ఆచార్య నాగరాజ కుమారి, ఆచార్య ఎస్.హరనాథ్, ఆచార్య ఎన్.ఏ.డి పాల్, ఆచార్య వెంకటేశ్వర్లు, డాక్టర్ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

















# నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా

## ఏయూ తెలుగు విభాగంలో ఘనంగా జాషువా జయంతి వేడుకలు



**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం తెలుగు విభాగంలో నవయుగ కవిచక్రవర్తి, పద్మభూషణ్ గుఱ్ఱం జాషువా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య జర్రా అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా గుఱ్ఱం జాషువా గారి చిత్రపటానికి ఆచార్యులు,పరిశోధక విద్యార్ధులు, స్నాతకోత్తర విద్యార్ధులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ కవి,విమర్శకులు,హైదరాబాద్ ప్రభుత్వ సిటీ కాలేజి తెలుగు శాఖాధ్యక్షులు మరియు మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం,నల్గొండ పాలకమండలి సభ్యులు అయిన డా కోయికోటేశ్వరరావు మాట్లాడుతూ జాషువా జీవితాన్ని రచనలను రెండు పార్శ్వాలుగా చూడాలన్నారు. ఆయన జీవితాన్ని విశ్లేషణ చేస్తే నాటి సమాజంలో కులం కారణంగా మతం కారణంగా జాషువా ఎన్నో అవరోధాలను ఎదుర్కొన్నారని పేదరికం,అవమానం వెంటాడినా వాటికి లొంగక అవి రెండూ నాకు ఆలోచించే శక్తిని,ఏదురించే తత్వాన్ని నేర్పినియే గాని బానిసలుగా మార్చలేదని అటువంటి వ్యక్తిత్వం జాషువా సొంతం అన్నారు. ఆయన జీవితంలో పడ్డ కష్టాలు ఈనాటి విద్యార్ధులు గ్రహించాలని నేటి విద్యార్ధులు తమ విలాసాలకు పెద్దవాళ్ళు సరైన విలువ ఇవ్వటం లేదని వారిని ఎదురిస్తూ ,భయపెడుతూ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అటునంటి వారు జాషువా జీవితం ఎన్నో గుణపాఠాలు నేర్చుకోవలసిన ఆవశ్యకత ఉందన్నారు. జాషువా రచనలు మననం చేసుకున్నప్పుడు గాయపడ్డ జీవితం నుండి ఉన్నతోన్నతభావాలు ప్రవిసాయన్నట్లు జాషువా రాపాడిన జీవితం నుండే వజ్రసమా నమైన రచనలు వెలువడ్డాయన్నారు.కమ్మర కొలిమిలో సానబట్టిన ఆయుధం వలె గాయపడ్డ హృదయ వేదన నుండి అక్షరబిందువులు అమృతం వలె చింది తెలుగు సాహిత్యపు పూదోటను తడిపి సుగంధ పరిమళ భరితమై విశ్వవ్యాప్తినొంది జాషువాను విశ్వనరుడుగా చేసాయన్నారు. హిందూమతంలోని ఆధిపత్య ధోరణులు నిర్భయంగా ప్రశ్నించిన జాషువా క్రైస్తవ మతంలో లోసుగులను నిర్భీతిగా ప్రశ్నిస్తూ వ్యంగ్య అధిక్షేపణతో పద్య రచన చేసిన ధీరుడుగా కీర్తించబడ్డాడు.తనకు మతం కులం కంటే పేదలపక్షాన నిలిచి పోరాడటమే తన తత్వమని తెలియజేసారని అందుకే దళితుల్లో మాలమాదిగ కులాల మధ్య సఖ్యతలేని విధానాన్ని కుండబద్ధలు కొట్టినట్లు ఖండించాడు.అదే విధంగా హిందూ మతంలోని మూఢాచారాలను, మతమధ్య ఛాయలను నిరసించారని ఈ విధంగా రెండింటినీ సమపాధాన్యతతో దర్శించగలిగితేనే ఉత్తమ సాహిత్యం వెలువడుతుందన్నారు. సమకాలీన కవుల కవితావస్తు తత్వాన్ని వ్యంగ్యంగా ఖండిస్తూ తన కవిత్వం బడుగు బలహీనుల,అభాగ్యుల పక్షాన నిలిచే కవితా వస్తువనందించారన్నారు. సమాజానికి కవి మోడువారిన తాటి చెట్టువలె కాక నిండుగా విరగకాసిన ఫలరసాలు అందించే మామిడి చెట్టువలె ఉపయోగపడాలన్నారు. ఆనాటి సమాజంలో ఒక వైపు నవ్య సంప్రదాయపు కవిత్వఛాయలు,మరొక వైపు భావకవిత్వ ప్రభంజనం ,ఇంకొక వైపు అభ్యుదయ కవితా దృక్పధం ముప్పేటగా సాహిత్యంలో చొచ్చుకు వచ్చే సమయంలో ఏ ఇజాల వైపు ప్రయాణం చేయక తనదైన శైలిలో కొత్త ఒరవడికి దారులు వేసి ఆ బాటవైపు ప్రయాణం చేసిన క్రాంతిదర్శి. చలమను చిమ్మితే నీరు ఉబికి వచ్చినట్లు, తేనెతుట్టెను కదిపితే తెనె జాలువారినట్లు, చెరుకుగడను పిండితే రసం కారినట్లు జాషువా రచన వైదుష్యం జాలువారుతుందన్నారు. జాషువా రచనల్లో అటువంటి మాధుర్యం ఛాయలు అడుగడుగునా కన్పిస్తాయన్నారు. ఆయన రచనల్లో శృంగారదేవతలు కాని,ఊహా ప్రేయసులు గాని ఉండరని కష్టాలు,కన్నీళ్ళు,బాధలు, అవమానాలు, అవహేళనలకు ప్రతిబింబమైన కష్టజీవే కథానాయకుడుగా ఉంటాడని సమాజంలో ఇటువంటి వారు 80% మంది ఉన్నారని వారందరి ప్రతినిధిగా జాషువా కవిత్వం సృష్టించారన్నారు. పేదల కన్నీటి జడివాన తన కావ్యంలో ప్రధాన వస్తువుగా చేసుకొని కవితలల్లిన అక్షరశిల్పి జాషువా అన్నారు. భారతీయ జాతీయ సాంస్కృతిక వారసత్వాన్ని, వైభవాన్ని తన రచనల్లో పొందుపరిచి మహెూజ్జ్వలమైన భారతావని కీర్తిపతాకాన్ని వెయ్యేళ్ళ కొనియాడుతూనే ఊరికి దూరంగా నిమ్నజాతివారిగా, అంటరాని వారిగా పిలవబడే పంచములు దుస్థితిని,సమాజ స్థితిగతులను దళిత, శ్రమజీవుల ఆక్రందనను,దుర్భర దౌర్భాగ్య స్థితిని, సమాజంలో ఉన్న ఏత్తుపళ్ళాల వంటి అసమానతలను కళ్లకు కట్టినట్టుగా చిత్రిక పట్టి చూపించారన్నారు. జ్ఞాన స్వేచ్ఛ (విద్యా సౌగంధ స్వేచ్ఛ)నలుగురికి అందితేనే జీవితం సార్ధకమౌతుందని కొంతమంది చేతుల్లో కేంద్రీ కృతమైతే సమాజాభివృద్ధి ఆటంకమనే విషయాన్ని స్వాతంత్ర్యానికి పూర్వమే జాషువా రచనల్లో పొందు పరిచారన్నారు. సమసమాజ స్థాపనకు విద్య ప్రధాన కారణమని ఆ విద్యను పురుషుడితో పాటు స్త్రీ కూడ నేర్చుకున్నప్పుడు జీవనానికి అర్థం పరమార్థం చేకూరు తుందని అదే మహిళా సాధికారత అని ఈ విషయాన్ని జాషువా ఆ రోజుల్లోనే ఖండకావ్యాల ద్వారా వివరిం చారని జాషువా రచనల్లో అభ్యుదయ చింతన, మహిళా సాధికారత,పేదలపట్ల జాలి,కరుణ,దయ,మానవత, ప్రేమతత్వం వంటి అంశాలన్నీ వెల్లడిచేయబడ్డాయని తెలియజేసారు. గాంధీ, బుద్ధుడు,జీసస్,అంబేద్కర్ ల ప్రభావంతో మానవతా దృక్పధాన్ని తన రచనల్లో విరివిగా కనిపించేటట్లు చేసారని, గబ్బిలం కావ్యం లో సంకీర్ణ తాత్వికత ,రాజ్యాధికారభావన, సమతామమతల సంకేతం,సౌభ్రాతత్వ జీవన విధానం, దేశభక్తి, దళితా రాధన, దేశారాధన వంటి అంశాలకు ప్రాధాన్యత ఇచ్చా రన్నారు.ఆయన రచనల్లో కోట్లానుకోట్ల జనుల మిత్రు నిగా ఉండాలని జాషువా కొరుకున్నారని అటువంటి ఎరుకగల కవే జాషువా అన్నారు. .ఈ కార్యక్రమంలో ఆచార్య జి యోహానుబాబు,ఆచార్య వెలమల సిమ్మన్న, ప్రముఖకవి శ్రీమోకా రత్నరాజు, డాక్టర్ అయ్యగారి సీతారత్నం, డాక్టర్ అన్నంశెట్టి ఈశ్వరమ్మ, డాక్టర్ బూసి వెంకటస్వామి, డాక్టర్ కట్టెపోగు రత్నశేఖర్, డాక్టర్ పెండ్యాల లావణ్య, శ్రీ ఆతుకూరి వెంకటేశ్వర్లు(యోగి), బోధనేతర సిబ్బంది మరియు పరిశోధక విద్యార్ధులు, స్నాతకోత్తర విద్యార్ధులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ విద్యార్థి పుట్టినరోజు వేడుకలు

## అభినందించిన ఆచార్యులు, చీఫ్ వార్డెన్లు,ఉద్యోగులు



**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజకల్ ఎడ్యుకేషన్‌లో పరిశోధన చేస్తున్న విదేశీ విద్యార్థి ఇథియోపియా దేశానికి చెందిన డెట్లాకిప్లే పుట్టిన రోజు వేడుకలు సెప్టెంబర్ 25న ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటర్‌నేషనల్ హాస్టల్స్ చీఫ్ వార్డెన్ డాక్టర్ ఆషా ఇమ్మానుయేలు రాజు మాట్లాడుతూ ఆంధ్ర విశ్వవిద్యాలయంలో విదేశీ విద్యార్థులు చదివేందుకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని, ఈ నేపథ్యంలో విద్యార్థులకు వసతి సౌకర్యంతో పాటు పౌష్టికాహారం అందించడం జరుగుతుందన్నారు. ఇంటిని మరిపించే విధంగా పుట్టిన రోజు వేడుకలు కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్సెస్ డైరెక్టర్, ఆర్ట్స్ కళాశాల చీఫ్ వార్డెన్, స్టూడెంట్ ఆఫైర్స్ డీన్ ఆచార్య ఎన్.విజయమోహన్, ఏయూ వ్యాయామ విద్యా విభాగం హెడ్, మహిళా ఆర్ట్స్ కళాశాలల చీఫ్ వార్డెన్, ఏయూ స్టాఫ్ కో–ఆపరేటివ్ సొసైటీ ఛైర్‌పర్సన్ అసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎ.పల్లవి, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్ హెడ్, గెస్ట్ హౌస్ డీన్, ఆచార్య డాక్టర్ షారోన్ రాజు, ఏయూ స్టాఫ్ కో–ఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ యుగంధర్, ఏయూ వ్యాయామ విద్యా విభాగం పరిశోధకులు హాస్టల్ ఉద్యోగులు, పాల్గొని విద్యార్థికి పుట్టిన రోజు శుభాకంక్షలు తెలిపారు.







# ఆంధ్రా యూనివర్శిటీలో

# సైనికోద్యోగుల శ్రమదానం

## స్వచ్ఛభారత్ స్ఫూర్తిని చాటారు

## రెక్టార్ ఆచార్య కె. సమత









ఏయూ న్యూస్, సెప్టెంబర్ : ఆంధ్రవిశ్వవిద్యాలయంలో వివిధ కోర్సులను అభ్యసిస్తున్న రక్షణ రంగాల ఉద్యోగులు సెప్టెంబర్ 28 ఉదయం స్వచ్ఛభారత్ స్ఫూర్తిని చాటారు. ఏయూ ముద్రణాలయం ఎదురుగా ఉన్న ఖాళీ ప్రదేశాన్ని, చుట్టుపక్కల ఉన్న చెత్త, ఎండిన చెట్లను తొలగించి, ట్రాక్టర్‌పై ఎక్కించారు. సూర్య రశ్మితో పనిచేసే నీడ గడియారం పరిశరాల్లో శుభ్రం చేశారు. ఈ సందర్భంగా రెక్టార్ ఆచార్య కె.సమత రక్షణ రంగ ఉద్యోగులకు తాగునీటి బాటిల్స్ అందించారు. విశ్వవిద్యాలయంలో ఫైర్ ఇండిస్ట్రియల్ సేఫ్టీ కోర్సు చేస్తున్న విద్యార్థులు, ఇతర కోర్సులు చేస్తున్న వారు 151 మంది ఈ శ్రమదానంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమన్వయకర్త డాక్టర్ ఉజ్వల కుమార్ ఘటక్, కోర్స్ సీనియర్ ఎస్. మాథ్యూ, ఫైర్ క్లాస్ ఇనస్ట్రక్టర్ రంగాచార్యులు, ఫ్యాకల్టీ రమణరాజు, కొత్తవలస డిఫెన్స్ అకాడమీ ప్రిన్సిపాల్ ఎస్. శ్రీధర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.







# 15 నుండి యువజనత్సవ్

## ప్రభుత్వ మహిళా కళాశాలలో నిర్వహణ పోస్టర్ ఆవిష్కరించిన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి




ఏయూ న్యూస్, సెప్టెంబర్ : భారత యువజన, క్రీడా మంత్రిత్వ శాఖ, జిల్లా యంత్రాంగం సంయుక్తంగా నిర్వహిస్తున్న యువోత్సవ్ పోస్టర్‌ను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి శుక్రవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. అక్టోబర్ 15వ తేదీ నుంచి విశాఖ ప్రభుత్వ మహిళా కళాశాలలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆరు విభాగాలలో పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులను ప్రాధనం చేస్తారు. కార్యక్రమంలో ఏయూ ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఆచార్య ఎస్.హరనాథ్, నెహ్రూయువ కేంద్రం జిల్లా యువజన అధికారి మహేశ్వర రావు, రామ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### పార్లమెంటులో నిర్వహించే జాతీయ కార్యక్రమానికి

# సెయింట్ జోసెఫ్ విద్యార్థి సునిధి రాయ్ ఎంపిక

## అభినందించిన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి




ఏయూ న్యూస్, సెప్టెంబర్ : యువజనవ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ద్వారా భారత ప్రభుత్వం అక్టోబర్ 2, 2022న గాంధీజయంతి సందర్భంగా న్యూఢిల్లీలోని పార్లమెంటులో జాతీయ కార్యక్రమాన్ని నిర్వహించ బోతోంది. ఆంధ్రాయూనివర్సిటీ అనుబంధంగాఉన్నా సెయింట్ జోసెఫ్ కాలేజి ఫర్ ఉమెన్స్ (ఎ) విశాఖపట్నం నుండి బీఏ తృతీయ సంవత్సరం విద్యార్థి సునిధి రాయ్ పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో "జాతీయ నాయకులకు నివాళులు అర్పించడం" కార్యక్రమంలో పాల్గొనడానికి ఎంపికైంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీజీ ముందు మాట్లాడుతుంది. దేశమంతటా నెహ్రూ యువకేంద్రం (ఎన్‌వైకె) ద్వారా ఎంపికైన 35 మంది యువతలో ఆమెఒకరు. ఎంపికచేసిన 10 మంది స్పీకర్లలో 2వవ్యక్తి. యూత్ అఫైర్స్ మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం ఆమెకు విమానటిక్కెట్లను పంపించి, ఉచిత బోర్డింగ్ లాడ్జింగ్ సదుపాయాన్ని అందించింది. గతసంవత్సరం ఎన్ఎస్ఎస్, ఎన్‌వైకె. సంయుక్తంగా నిర్వహించిన నేషనల్ యూత్ పార్లమెంట్ పోటీలలో ఆమె విజయం సాధించింది. ఎన్‌వైకె ద్వారా ఆంధ్రప్రదేశ్ నుండిఎంపికైన ఏకైక యువతి ఆమె. ఇందులో ఆమె జిల్లాస్థాయిలో మొదటి స్థానం, రాష్ట్రస్థాయిలో నాల్గవస్థానం సాధించారు. ఆమె మహాత్మా గాంధీ, గురించి, స్వతంత్రభారతదేశానికి ఆయన చేసిన కృషి గురించి మాట్లాడబోతున్నారు. న్యూఢిల్లీలోని పార్లమెంట్‌లో జాతీయవేదికపై తనఅభిప్రాయాలను ప్రదర్శించడానికి ఒక యువకళాశాల విద్యార్థికి ఇది చాలా గొప్ప అవకాశం. పార్లమెంట్‌లో ఈ ప్రతిష్టాత్మకకార్యక్రమానికి ఎంపికైన సునిధిని ఆంధ్రాయూనివర్సిటి వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి అభినందించారు. ఏయూ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రావమ్ కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ హరనాథ్, ఎన్‌వైకె యూత్ ఆఫీసర్ మహేశ్వరరావు, శ్రీరావమ్‌ప్రసాదర్, సెంయింట్ జోసెఫ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ షైజీ పి.డి., కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రావమ్ ఆఫీసర్, వృక్షశాస్త్ర విభాగం హెచ్ఓడి డాక్టర్ కె.మాణిక్య కుమారి సునిధిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# టిఐఇ ఏపి అధ్యక్షునిగా రవి



ఏయూ న్యూస్, సెప్టెంబర్ : ది ఇండస్ ఎంటర్‌ప్యూనర్స్(టిఐఇ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షునిగా ఏయూ ఇంక్యుబేషన్ సెంటర్ సిఈఓ రవి ఈశ్వరపు ఎన్నికయ్యారు. ఈ మేరకు రవి ఈశ్వరపును అధ్యక్షునిగా ఎంపిక చేస్తూ టిఐఇ ఆంధ్రప్రదేశ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనుదీప్ చప్ప ఉత్తర్వులు జారీ చేశారు. సంస్థ సభ్యుల్లో అత్యధిక శాతం మంతి రవిని అధ్యక్షునిగా ఎంపిక చేయడానికి ఆసక్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఈయన ఈ పదవిలో రెండేళ్లకాలం కొనసాగుతారు. తరువాత మరో పర్యాయం అధ్యక్షునిగా ఎన్నికయ్యే అవకాశం కూడా ఉంటుంది. టిఐఇ ఆశయాలు, ఆకాంక్షలను ముందుకు తీసుకువెళ్లే విధంగా పనిచేయాలని సూచించారు. ది ఇండస్ ఎంటర్‌ప్యూనర్స్(టిఐఇ)ని 1992లో సిలికాన్ వ్యాలీకి చెందిన కొంతమంది విజయవంతమైన పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్‌లు, సీనియర్ అధికారులు దీనిని స్థాపించారు.






మూడు రాజధానుల వలన అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయాన్ని తామంతా మద్దతు పలుకుతున్నట్లు రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు పేర్కొన్నారు. సెప్టెంబర్ 27న విశాఖపట్నంలో వికేంద్రీకరణకు మద్దతుగా రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. గతంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో ఒకే రాజధాని(హైదరాబాద్) ఉండడం వలన అభివృద్ధి మొత్తం అక్కడే కేంద్రీకృతం అయిందని, తద్వారా రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్ర ప్రదేశ్ తీవ్ర నష్టానికి గురైందని అభిప్రాయం వ్యక్తం చేశారు. మరో సారి ఆంధ్ర ప్రదేశ్ నష్టపోకుండా ఉండేందుకు గాను ముఖ్యమంత్రి మూడు రాజధానుల నిర్ణయం తీసుకున్నారని, దీంతో మూడు ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఎస్ఇ ప్రిన్సిపాల్ ఆచార్య టి. శోభశ్రీ, ఏయూ వ్యాయామ విద్యా విభాగం హెడ్ డాక్టర్ ఎ. పల్లవి, ఎడ్యుకేషన్ విభాగం హెడ్ డాక్టర్ టి. షారోన్ రాజు, అకడమిక్ కళాశాల డైరెక్టర్ ఆచార్య ఎన్.ఎ.డి.పాల్ తదితరులు పాల్గొన్నారు. -ఏయూ న్యూస్







# విద్యార్థులు ఏదో ఒక క్రీడలో పాల్గొనాలి

## ఏయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య రాజేంద్ర కర్మార్కర్

**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** విద్యార్థులు ఏదో ఒక క్రీడలో పాల్గొనాలని ఏయూ ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య రాజేంద్ర కర్మార్కర్ అన్నారు. సెప్టెంబర్ 29న ఏయూ వ్యాయామ విద్యా విభాగం క్రీడా మైదానంలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇంగ్లీషు నిర్వహించిన క్రికెట్ టి-10 పోటీలు ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. ప్రథమ స్థానంలో ఇంగ్లీషు విభాగం, ద్వితీయ స్థానంలో ఎంబీఏ విభాగం నిలిచారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా సెప్టెంబర్ 24 నుండి 29 వరకూ నిర్వహించిన ఈ పోటీల్లో ఏయూ నుంచి 25 విభాగాల విద్యార్థులు ఈ క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొన్నారని అభినందించారు. ఏయూ వ్యాయామ విద్యా విభాగం హెడ్ డాక్టర్ ఎ.పల్లవి మాట్లాడుతూ విద్యార్థులు వ్యాయామం చేయడం ద్వారా శరీర ధారుఢ్యం పొందాలన్నారు. ప్రతి విద్యార్థులు క్రీడలలో పాల్గొనడం ద్వారా వ్యాయామం చేయవచ్చని సూచించారు. విద్యార్థులు రానున్న అకడమిక్ ఇయర్‌లో ఇంటర్ కాలేజియేట్, యూనివర్సిటీ సెలక్షన్ ట్రయల్స్‌లో పాల్గొనాలని సూచించారు. యూనివర్సిటీ నుంచి ఎంపికైతే సౌత్ ఇండియా ఆలిండియా పోటీల్లో ఆడే అవకాశం వస్తుందన్నారు. పొలిటికల్ సైన్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్స్ హెడ్ ప్రొఫెసర్ వీర్రాజు డాక్టర్ రతన్ రాజు, డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ హరిబాబు, క్రికెట్ జట్టు కెప్టెన్ వంశీ అప్పలరాజు, ప్రశన్న కుమార్, చందు నరేష్, పాల్గొనగా ప్రిన్సిపాల్ ఆచార్య రాజేంద్ర కర్మార్కర్‌కు విద్యార్థినులు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు.

Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha,Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham, Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422